క్లుప్తంగా

'కొండ ప్రాంతాల అభివృద్ధికి కృషి'



శంకుస్థాపన చేస్తున్న పేరాడ తిలక్

నందిగాం: మండలంలోని కొండల ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. మండలంలోని దిమ్మిడిజోలలో పలు అభివృద్ధి పనులను సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రేగల లక్ష్మీకాంతం, కూర్మారావు, సర్లాన బైరాగి, బార్నాన బాలకృష్ణ, అంబోడి విష్ణు, మడలపాల సంజీవరావు, బొమ్మాళి గున్నయ్య, తమిరె రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



భూమిపూజ చేస్తున్న చైర్మన్ గిరిబాబు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 5వ వార్డు నీలాపురం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు సోమవారం శంకుస్థాపన చేశారు. మున్సిపల్ 14వ ఆర్థిక సంఘ నిధులు రూ.25 లక్షలతో గ్రామం నుంచి శ్మశానవాటికకు రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కర్రి మాధవరావు, నీలాపురం గ్రామ పెద్దలు నారాయణరావు, కౌన్సిలర్లు పప్పల ప్రసాదరావు, బళ్ల శ్రీనివాసరావు, కో-ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

'క్షణికావేశంతో నిర్ణయాలు తీసుకోవద్దు'



మాట్లాడుతున్న సీఐ శ్రీనివాసరావు

కాశీబుగ్గ: క్షణికావేశంలో విద్యార్థులు ఎటువంటి నిర్ణయాలు తీసుకోవద్దని సీఐ గుగ్గిలాపు శ్రీనివాసరావు సూచించారు. స్థానిక పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సత్ప్రవర్తనపై సోమవారం అవగాహన కల్పించారు. క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాడ వెంకటమోహన్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆదినారాయణ రెడ్డి, ఏజీఎంవో పి.చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం మాజీ సర్పంచ్ మృతి



కృష్ణమూర్తి (ఫైల్)

నందిగాం: మండలంలోని ఆనందపురం పంచాయతీకి సుమారు 32 సంవత్సరాల పాటు సర్పంచ్‌గా సేవలందించిన కణితి కృష్ణమూర్తి(74) వృద్ధాప్యంతో సోమవారం తన స్వగృహంలో మృతి చెందారు. ఆయన మృతదేహానికి రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి నివాళులర్పించారు. మృతుడు కృష్ణమూర్తికి భార్య వజ్రం, ముగ్గురు కుమారులు ఉన్నారు.

జంతు సంరక్షణకు ప్రాధాన్యం

కోటబొమ్మాళి: జంతు సంరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. స్థానిక వెటర్నరీ ఆస్పత్రిలో జంతు సంక్షేమ వారోత్సవాలను సోమవారం ప్రారంభించారు. పశువ్యాధులపై వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో డీడీ జయరాజ్, ఏడీ మంద లోకనాథం, వైద్యులు లఖినేని కిరణ్‌కుమార్, అప్పలసూరి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

పలాస: మండలంలోని గురుదాసుపురం గ్రామానికి చెందిన సొర్ర చినబాబు ఇటీవల మృతి చెందాడు. దీంతో ఆయన కుటుంబాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం పరామర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఉంగ సాయికృష్ణ, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొర్ల శివకృష్ణ, చింతాడ మాధవరావు, షణ్ముఖరావు, బొత్స షణ్ముఖరావు, సూర్య, వాసుదేవు, పాలిన కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు ఆహ్వానం

టెక్కలి: ఈనెల 28వ తేదీన రథ సప్తమి సందర్భంగా అరసవల్లి సూర్యనారాయణస్వామి ఆలయంలో నిర్వహించనున్న ఉత్సవాలకు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, ఆయన సతీమణి జెడ్పీటీసీ దువ్వాడ వాణికు ఆలయ అధికారులు సోమవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆలయ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ బీఎస్ చక్రవర్తి, పాలక మండలి మాజీ సభ్యుడు మన్మథరావు తదితరులు ఆహ్వాన పత్రిక అందజేశారు.

నాడు-నేడుతో విద్యారంగం బలోపేతం



లబ్ధిదారులతో మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

- మంత్రి సీదిరి అప్పలరాజు
- అమలపాడు గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం

వజ్రపుకొత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన నాడు-నేడు కార్యక్రమంతో విద్యారంగం బలోపేతమవుతోందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మండలంలోని అమలపాడు గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు-నేడు పనులు చేపట్టి చదువుల పండగను తీసుకొచ్చారన్నారు. అమలపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు రూ.38 లక్షలు, ఉన్నత పాఠశాలకు రూ.54 లక్షలతో భవనాలు, ప్రహరీ గోడ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేశామన్నారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెనలతో పేదల చదువుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని పేర్కొన్నారు. అలాగే అమలపాడులో రూ.1.10 కోట్లతో ఇంటింటికీ కుళాయిలు నిర్మాణాలు, సీసీ రహదారుల నిర్మాణానికి రూ.35 లక్షలు మంజూరు చేశామన్నారు. అంతకుముందు సచివాలయం, పశువైద్య కేంద్రాన్ని ప్రారంభించారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరికలు

గడప గడపకూ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని 20 మంది టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. దున్న సూర్యనారాయణ, దున్న బేదవరావు, కర్ని హేమారావు, గర్తం నీలవేణి, దున్న వరలక్ష్మి, సావిత్రి, కర్ని రమణ తదితరులను కండువాలు వేసి మంత్రి సీదిరి అప్పలరాజు ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ సర్పంచ్ దున్న రత్నంబాలరాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యానాయుడు, మాజీ జెడ్పీటీసీ దున్న వీరస్వామి, పలాస- కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, పీఏసీఎస్ చైర్మన్ దువ్వాడ మధుకేశవరావు, ఎంపీడీవో సీహెచ్ ఈశ్వరమ్మ, ఉప తహసీల్దార్ వి.గిరిరాజ్, ఈవోపీఆర్డీ డి.తిరుమలరావు, వైస్ ఎంపీపీ వంక రాజు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి టి.శాంతారావు, మద్దిల హరినారాయణ, కాటకాన మల్లేశ్వరరావు, కర్ని శ్రీను, చింత హేమారావు, ఉప సర్పంచ్ కారాడ గిరిబాబు, మరడ భాస్కర్ రెడ్డి, డి.ఢిల్లీరావు, షన్ముఖరావు, కె.లింగరాజు, నర్తు లక్ష్మీనారాయణ, ఎ.గోపి, ఎన్.ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



● **ఆనందం**

అమలపాడులో విద్యార్థులతో డాక్టర్ మంత్రి సీదిరి అప్పలరాజు కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం, పాఠశాలలో సదుపాయాలు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. దీంతో ప్రభుత్వం జగనన్న విద్యా కానుక పథకం ద్వారా అందించిన పుస్తకాలను చూపిస్తూ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

- వజ్రపుకొత్తూరు

క్రీడాకారులకు అభినందనలు



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల సిబ్బంది

టెక్కలి: స్థానిక ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల పలు క్రీడల్లో ప్రతిభ కనబరిచారు. దీంతో సోమవారం ఆయా క్రీడాకారులను కళాశాల డైరక్టర్‌తో పాటు సిబ్బంది అభినందించారు. ఇటీవల కాకినాడ జేఎన్టీయూలో నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఐటీ ఫైనల్ ఇయర్ విద్యార్థి కర్రి వినోద్ బంగారు పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అలాగే ఎంటెక్ చేస్తున్న బిర్లంగి రాజశేఖర్ బంగారు పతకం సాధించాడు. వీరితో పాటు బవిరి తేజేశ్వరరావు వెండి పతకాన్ని సాధించాడు. అలాగే మార్చి నెలలో చండీఘర్‌లో జరగనున్న జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు కళాశాలకు చెందిన మెకానికల్ ఫైనల్ ఇయర్ విద్యార్థి ఎ.లోకేష్ ఎంపికయ్యాడు. శారీర దారుడ్య పోటీల్లో తృతీయ సంవత్సరం సివిల్ విద్యార్థి వి.తేజేశ్వరరావు రజత పతకం సాధించాడు. ఇదే బ్రాంచ్‌కు చెందిన మరో విద్యార్థి ఎ.సాయికృష్ణ రజత పతకాన్ని సాధించాడు. దీంతో వీరందరినీ కళాశాల డైరక్టర్ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, మురళీధర్, పీడీలు ఎస్.లక్ష్మణమూర్తి, టి.మురళీమోహన్, జె.తేజేశ్వరి, వెంకట్ తదితరులు అభినందించారు.

సీఐఎంఎస్ఎంఈ మెంబర్‌గా మాధవరావు

కాశీబుగ్గ: సూక్ష్మ చిన్న, మధ్య తరగతి పరిశ్రమ శాఖలో సభ్యునిగా పలాస మండలం రామకృష్ణాపురం రెవెన్యూ పరిధి వంశధార ఆఫ్‌సోర్ పునరావాస కాలనీలో శారదాపురం గ్రామానికి చెందిన కొల్లి మాధవరావుకు గౌరవం దక్కింది. అటవీశాఖ అనుమతులతో కాశీబుగ్గలో నూతనంగా టింబర్ డిపోను ఏర్పాటు చేసి కొంతమందికి ఉపాధి, శిక్షణ కల్పిస్తుండటంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించి కేంద్ర పరిశ్రమల శాఖకు రిఫర్ చేయగా సభ్యత్వం లభించింది.

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు

కాశీబుగ్గ: విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని సీపీఐ జిల్లా నాయకుడు చాపర సుందర్ లాల్ అన్నారు. రాష్ట్రంలోని అన్ని డివిజన్ కేంద్రాల వద్ద నిరసన కార్యక్రమాల్లో భాగంగా పలాస ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశాఖపట్నంలో జనవరి 30న జరగనున్న కార్మికుల సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వంలో ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటీకరణకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చాపర వేణుగోపాల్, నెయ్యిలు గణపతి, మద్దిల వినోద్, తంగుడు వీర్రాజు, సంతోష్ పండా, రవి, కృష్ణారావు, పిన్నింటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలంపాట



వాహనాల వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: స్థానిక పోలీసు డివిజన్ కేంద్రంలో ఉన్నటువంటి కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం వద్ద సోమవారం వాహనాల వేలంపాట నిర్వహించారు. మొత్తం 16 వాహనాలను రూ.2.83 లక్షలకు పాడుకున్నారు. పలాస ఎస్ఈబీ కార్యాలయం ఆధ్వర్యంలో కాశీబుగ్గ సీఐ గుగ్గిలాపు శ్రీనివాసరావు నేతృత్వంలో జరిగింది. కార్యక్రమంలో ఎస్ఈబీ సీఐ కోన కృష్ణారావు, హెచ్‌సీ శ్రీనివాసరావు, క్రైం సిబ్బంది బిడ్డికి కోటేశ్వరరావు, శ్యాము తదితరులు పాల్గొన్నారు.

సమస్యను పరిష్కరించాలని వినతి



తహసీల్దార్ పాపారావుకు వినతి అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

మందస: రైతు భరోసా కేంద్రాల లక్ష్యాలు పూర్తవ్వడంతో రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని, అధికారులు స్పందించి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని మహేంద్ర రైతు సంఘం, చైతన్య రైతు సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు తహసీల్దార్ బడే పాపారావుకు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ నిర్ణయంతో రైతులకు మేలు జరుగుతున్నప్పటికీ, ప్రస్తుతం ఆర్బీకేలు ధాన్యాన్ని తీసుకోకపోవడంతో రైతులు నష్టంతో పాటు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దీనిపై తహసీల్దార్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, వ్యవసాయాధికారి కె.నాగరాజు, హౌసింగ్ ఏఈ గార రామ్మోహనరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సవర రామ్మూర్తి, రైతు సంఘం నాయకులు బెస్త కామేశ్వరరావు, మామిడి మాధవరావు, కొర్ల హేమారావుచౌదరి, డి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బాలికల హక్కుల పరిరక్షణకు కృషి



పలాస: అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

టెక్కలి: బాలికల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పేర్కొన్నారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. లింగ వివక్షత విడనాడాలని, బాల్య వివాహాలు లేకుండా చూడాలని, బాలికలపై లైంగిక వేధింపులు ఆపాలని, అక్రమ రవాణా అరికట్టాలని, భ్రూణ హత్యలు లేకుండా చూడాలని విద్యార్థినులు నినాదాలు చేశారు. బాలికల రక్షణ కోసం దిశయాప్, 100, 1098, 102 తదితర టోల్ ఫ్రీ నంబర్లను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ అధికారులు సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సంధ్యతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలాస: సమాజంలో సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని బాలికలు నిలబడాలని సర్పంచ్ తామాడ మదన్ సూచించారు. మండలంలోని బొడ్డపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు సమాజంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాలికలు కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మద్దిల పాపారావు, హెచ్‌ఎం ఎ.వీర్రాజు, పీడీ రామ్‌జీ, అంగన్వాడీ కార్యకర్తలు దానమ్మ, మామిడి తులసి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: బాలికలు అన్నిరంగాల్లో రాణించాలని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. జాతీయ బాలికల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని కొత్త శాసనాం, మండపల్లి తోటూరు సత్య సాయి పాఠశాలల్లో విద్యార్థినులతో ర్యాలీ నిర్వహించారు. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న వివక్షపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

కార్యక్రమంలో సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి, హెచ్‌ఎం ఎ.చిరంజీవిరావు, కిరణ్‌కుమార్ లిమ్మాయి తదితరులు పాల్గొన్నారు.



టెక్కలి: నినాదాలు చేస్తున్న విద్యార్థినులు



ఇచ్ఛాపురం రూరల్: ఎం.తోటూరులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నియామకాలు పూర్తి చేయాలి

నందిగాం: ఈనెల 30లోగా గృహ సారథుల నియామకాలు పూర్తి చేయాలని జగనన్న సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం సూచించారు. మండల కేంద్రంలోని సచివాలయంలో సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశంలో వైస్ సర్పంచ్ బెండి సన్యాసిరావు, సచివాలయ కన్వీనర్లు కురమాన ఉత్తమకుమార్, ప్రగడ ప్రభాకరరావు, కొత్తపల్లి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ తదితరులు

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- పాత్రకొండలో గడప గడపకూ మన ప్రభుత్వం

సోంపేట: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని పాత్రకొండ సచివాలయం పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత మూడున్నరేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సచివాలయ వ్యవస్థతో గ్రామంలోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో కనిపిస్తోందన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందకపోతే తెలియజేయాలని సూచించారు. స్థానికులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో సోంపేట, కంచిలి ఎంపీపీలు డాక్టర్ నిమ్మన దాస్, పైల దేవదాస్ రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, సర్పంచ్ ఖగేశ్వరరావు, ఎంపీటీసీ నాగేశ్వరరావు, పార్టీ నాయకులు మోహనరావు, శిలగాన భాస్కరరావు, సనపల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి బాటలో గ్రామాలు



కోటబొమ్మాళి: గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- పలు గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం

కోటబొమ్మాళి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని లఖందిడ్డి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ బమ్మిడి పద్మావతి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. లఖందిడ్డి గ్రామాభివృద్ధికి రూ.15 కోట్లు ఖర్చు చేయడానికి ప్రణాళిక రూపొందించామని తెలియజేశారు. ఇప్పటికే విద్యారంగం, సంక్షేమ పథకాలు, అభివృద్ధి, భవన నిర్మాణాలను రూ.9 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అలాగే ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ, వెలుగు ఏపీ శ్రీరాములు, ఏపీఎం రాము, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీధర్, వైస్ ఎంపీపీలు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారాణి, సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, మండల కో-ఆప్షన్ మెంబర్ షేక్ రంజాన్‌రాజు, సర్పంచ్‌లు గురువెల్లి కేశవరావు, బమ్మిడి గణపతి, కాల్ల సంజీవరావు, సుంకరి జనార్ధన, దుంపల మరళీ, బలగ సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

నందిగాం: గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించడమే గడప గడపకూ మన ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పెద్దతామరాపల్లి సచివాలయ పరిధి మద్దిలివానిపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. అర్హతే ప్రామాణికంగా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలియజేశారు. గ్రామంలో మురికి నీటి కాలువల ఎత్తు పెంచాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరడంతో, సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అలాగే తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని మహిళలు కోరగా, జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం గ్రామంలో ఫ్లోరోసిస్ బాధితులు ఉండడంతో, వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్‌ను సందర్శించి పనిచేసే విధానాన్ని తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తమిరె సుధారాణి, ఎంపీటీసీ సైలాడ లావణ్య, నాయకులు యర్ర చక్రవర్తి, జడ్యాడ జయరాం, పోలాకి మోహనరావు, తమిరె పాల్గుణరావు, కొంకి చలపతి, రమణ, టొంప రామారావు, తమిరె బలరాం, నాగా రామారావు, లక్ష్మణ్, కవిటి వీరయ్య, రట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పథకాలు విస్తృతంగా ప్రచారం చేయాలి



గృహ సారథులకు నియామక పత్రాలు అందజేస్తున్న జెడ్పీటీసీ దువ్వాడ వాణి తదితరులు

టెక్కలి: గ్రామాల్లో ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని జెడ్పీటీసీ దువ్వాడ వాణి సూచించారు. మండలంలోని తిర్లంగి, నరసింగపల్లి గ్రామ సచివాలయంలో గ్రామ సచివాలయ కన్వీనర్, సిబ్బందితో సమావేశం సోమవారం నిర్వహించారు. నేతాజీ సుభాష్ చంద్రబోష్ జయంతి సందర్భంగా నేతాజీ చిత్రపటానికి ముందుగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరితగతిన గృహ సారథుల నియామకాలు పూర్తి చేయాలన్నారు. అర్హులకు పథకాలు అందజేసే విషయంలో గ్రామ సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎ.సరోజనమ్మ, సర్పంచ్‌లు ఎస్.మౌనిజ, ఆర్.జయమోహన్, బి.రాకేష్, ఎంపీటీసీలు బి.దేవయాని, ఆర్.బృందావతి, సచివాలయాల కన్వీనర్ల ఇన్‌చార్జి ఎస్.మోహన్, పీఏసీఎస్ డైరక్టర్ బి.భుజంగరావు, నాయకులు ఎస్.కృష్ణ, బి.ఉదయ్, బి.లక్ష్మీపతి, బి.విశ్వనాథం, బి.బలుసు, బి.రాజేష్, వై.ధనుంజయ్, బి.తారక్, కె.జీవన్, వి.కోటేశ్వరరావు, ఎం.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల బూరగాం సర్పంచ్ ఎల్.సంజీవరావు తల్లి మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని జెడ్పీటీసీ వాణి, ఎంపీపీ సరోజనమ్మ తదితరులు పరామర్శించారు.

ఆదర్శనీయుడు నేతాజీ

నేటి యువతకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆదర్శనీయుడని వక్తలు అన్నారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో నేతాజీ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్య్రం సిద్ధిస్తుందని నమ్మి దాన్ని ఆచరణలో పెట్టిన గొప్ప దేశభక్తుడని పేర్కొన్నాడు. - సాక్షి నెట్‌వర్క్



కవిటి: బెజ్జిపుట్టుగలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



పలాస: బ్రాహ్మణతర్లాలో నేతాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



నందిగాం: నేతాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



ఇచ్ఛాపురం రూరల్: ముశ్చింద్రలో నేతాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



ఇచ్ఛాపురం: సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి గౌరవ వందనం చేస్తున్న మాజీ సైనిక ఉద్యోగులు